# ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 23:** కరోనా కష్ట కాలంలో పింఛన్లు అందించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ వరంగా మారిందని కోరుట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెల్లుల విధిత్ రెడ్డి గార్డెన్స్ లో మెట్‌పల్లి పట్టణ మరియు మండలానికి చెందిన రూ 1,30,15,080 విలువగల 130 కల్యాణ లక్ష్మీ మరియు షాధి ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ప్రగతి కుంటుపడిందన్నారు. కరోనా కష్ట కాలంలో పింఛన్లు అందించిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందాని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించి, కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నీత, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 24 ఆగస్టు 2025



## గణేష్ నవరాత్రి ఉత్సవాలు

# ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి

**-జాతీయ మెగా లోక్ ఆదాలత్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 23:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలని, జాతీయ మెగా లోక్ ఆదాలత్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారన్నారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో తీసుకున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నివారించగలిగామన్నారు. సెప్టెంబర్ 13 న జరిగే జాతీయ మెగా లోక్ ఆధాలత్ ని ప్రజలు సద్వినియోగం చేసుకునేల అవగాహన కల్పించాలని, గుర్తించిన పెండింగ్ కేసులల్లో అన్ని పరిష్కరం అయ్యే విధంగా ప్రతి అధికారి కృషి చేయలని సూచించారు. ఈ నెల 27 వ తేదీన ప్రారంభంకానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు. సీసీటీవీలపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని సూచించారు. వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు -2లో

## వెనక్కి తగ్గేదే లేదు..భావితరాల కోసం

# 'మూసీ' ప్రక్షాళన చేసి తీరుతాం







**-నీటి వనరుల పరిరక్షణలో రోల్ మోడల్ గా తెలంగాణ**

**-ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది**

**-ఐటీపీఐ సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 23 :** సాధారణంగానే ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరూ కావాలనే అడ్డుపడుతుంటారు. మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోంది. భావి తరాల కోసం ప్రక్షాళన చేసి తీరుతాం. వెనక్కి తగ్గేదే లేదు. నీటి వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్ గా నిలుపుతాం' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఇన్సిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా(ఐటీపీఐ) తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయాత్ హెూటల్ లో 'పాలసీస్ అండ్ స్ట్రాటజీస్ టూవార్డ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు -2లో

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**-విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**-గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు**

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 23** : గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ పండుగ నేపథ్యంలో శాంతి కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మున్సిపల్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో నగరంలో లో-లెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు. వేడుకల కోసం లైటింగ్, శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్ట్ ల వారీగా ఈతగాళ్లను, బోట్ లను ఏర్పాటు చేయాల న్నారు. కంట్రోల్ రూమ్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను -2లో

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 23 :** బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన పాత్రికేయులు గుమ్మడి రమేష్ తండ్రి శంకరయ్య అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని, మండల కేంద్రానికి చెందిన గంగరవి తండ్రి రాజన్న గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ల రాంచందర్రావు, నాయకులు నారపాక రమేష్, మహిపాల్రెడ్డి, హరీష్, నరేందర్, కృష్ణరావు,శీలం రమేష్, రవి, శ్రీనివాస్,మారుతి, రామకృష్ణ, గంగాధర్, ఏసుదాసు, రాజేశం తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన హుజూరాబాద్ వాసి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 23 :** హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో ఈనెల 31న జరగబోయే రాష్ట్ర స్థాయి సీనియర్ యోగా పోటీలకు హుజురాబాద్ కు చెందిన చల్లూరి శ్రీధర్ ఎంపికయ్యారు. కరీంనగర్ లో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ ఆయన కనబరిచారు. ఆయనతో పాటు జిల్లా నుంచి మరో ఇద్దరు ఎంపికయ్యారు. శ్రీధర్ చెన్నైలోని అన్నామలై యూనివర్సిటీ నుంచి యోగాలో ఎమ్మెస్సీ పూర్తి చేశారు. ప్రస్తుతం హుజూరాబాద్ పట్టణంలో యోగా ట్రైనర్గా పనిచేస్తున్నాడు. శ్రీధర్ ఎంపిక పట్ల పట్టణంలోని రాజకీయ ప్రముఖులు,యోగా అసోసియేషన్ సభ్యులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

## ఓబిసి పోరుబాట పుస్తకా విష్కరణ



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఆగస్ట్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం విఎస్ఆర్ గార్డెన్స్ లో శనివారం బిజెపి మండల అధ్యక్షులు గోపతి జనార్ధన్ ఆధ్వర్యంలో ఓబిసి పోరుబాట పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమానికి ఆలయం ఫౌండేషన్ సీఈఓ రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ పరికిపండ్ల నరహరి రచించిన ఓబీసీల పోరుబాట పుస్తక సమీక్ష సమావేశాన్ని 500 మందితో ఈనెల 31న వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రత్తిపాక వెంకటేష్ మాజీ సర్పంచులు అనుమాల తిరుపతి, రాందేని కోటయ్య, అల్లం శంకరయ్య, నాయకులు పోడేటి రవి సంగ వెంకటగిరి, దనిశెట్టి సత్యనారాయణ, గంట్యాల విద్యాసాగర్, గట్ల రాజేందర్, ధర్మాజీ గంగారం, మోత్కూరు శేఖర్, దుబ్బాక సాగర్, జక్కుల మహేష్, చాతార్ల సుమన్, మల్యాల కుమార్ మండలంలోని వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సన్మానం

**చురకలు విలేకరి,మెట్పల్లి, ఆగస్టు 23 :** కేడీసీసీ బ్యాంక్ మెట్ పల్లి బ్రాంచ్ పరిధిలోని ముత్యంపేట సొసైటీ సీఈఓ ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు పొందిన బొజ్జ రమేష్ను శనివారం మాజీ సింగిల్ విండో చైర్మన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రేవంత్ కుమార్, బ్యాంకు సిబ్బంది,మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, సంఘ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

### వెనక్కి తగ్గేదే లేదు..భావితరాల కోసం

# 'మూసీ' ప్రక్షాళన చేసి తీరుతాం

**మొదటి పేజీ తరువాయి...**చేసిన సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ను ఆయన లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరాల అభివృద్ధికి సరైన ప్రణాళికే పునాది అని అన్నారు. పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమన్నారు. ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది అని నొక్కి చెప్పారు. మనం రూపొందించే ప్రతి విధానం, కాపాడే ప్రతి అడవి, పునరుద్ధరించే ప్రతి నది, సృష్టించే ప్రతి జీవనోపాధి - ఇవన్నీ తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం అభివృద్ధి, కార్బన్ %-% న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంభిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే సుస్థిరాభివృద్ధితో కూడిన నగరాలను అభివృద్ధి చేయొచ్చన్నారు. వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల తరుగుదల, పట్టణీకరణ, తరిగిపోతున్న పచ్చదనం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నగర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీపీఐ ప్రెసిడెంట్ ఎన్ కే పటేల్, సెక్రటరీ జనరల్ కుల్ శ్రేష్ఠ, కో-ఆర్డినేటర్(టెక్నో అడ్మిన్) ప్రదీప్ కుమార్, ఐటీపీఐ %-% తెలంగాణ రీజినల్ ఛాప్టర్ ఛైర్మన్ ఎస్.దేవేందర్ రెడ్డి, కార్యదర్శి కె.మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ నవరాత్రి ఉత్సవాలు

# ప్రశాంతంగా జరిగేలా భద్రత...

**మొదటి పేజీ తరువాయి....** చేయాలన్నారు.గణేష్ శోభయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పటిష్టమైన పోలీసులతో బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయ%శీ%తో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద, శోభాయాత్రలో నిబంధనలు విరుద్ధంగా డి.జే లు,అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంల పై పూర్తి స్థాయిలో నిషేధం ఉందని,నిబంధనలు విరుద్ధంగా ఏర్పాటు చేస్తే డి.జే యజమానులతో పాటు మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ తరచూ గొడవలకు పాల్పడే వారిని సంబంధిత తాసిల్దార్ల ముందు బైండోవర్ చేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై, వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఏస్పీలు వెంకటరమణ,రఘు చంధర్, రాములు, వెంకట రమణ మరియు డీసీఆర్బీ,ఎస్బి,ఐటీ కోర్ ,సీసీఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీ ఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు,కిరణ్ కుమార్ ,వేణు, సి.ఐ లు, సుధాకర్ , కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి, సురేష్ , అనిల్ కుమార్ మరియు ఎస్ఐలు,డీసీఆర్బీ, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**మొదటి పేజీ తరువాయి....** ఆదేశించారు. అగ్నిమాపక, మైనింగ్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబి పండుగలకు ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వినాయక నిమజ్జనం రోజున సాధ్యమైనంత త్వరగా విగ్రహాలను నిమజ్జన ఉత్సవానికి తరలించాలని కోరారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే రూట్లలో పూర్తిస్థాయి మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. ముఖ్యంగా మునిసిపల్, ఎలక్ట్రిసిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఆ శాఖల సిబ్బందిని షిఫ్టుల వారీగా విధుల్లో ఉంచాలని అన్నారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఉంటుందని, మిలాన్ ఉల్ నబి వేడుకలకు ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఈసారి నగరంలో సుమారు 3300 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు పోలీస్ వెబ్సైట్లో గణేష్ మండపం పూర్తి వివరాలు నమోదు చేయాలని, తద్వారా వారికి తగిన సేవలు అందుతాయని తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన మనకొండూర్, కొత్తపల్లి, చింతకుంట చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, డ్రైవర్లు, మెకానిక్, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో మండపాల నిర్వాహకులు అందుబాటు లో ఉండాలని సూచించారు. పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్,ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా పని చేయాలి

**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 23:** వయోవృద్ధుల సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన స్వచ్ఛంద సంస్థ ..స్వచ్ఛందంగా పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమాన్ని సందర్శించి ప్రభుత్వ చట్టాలపై, వయోవృద్ధుల సంరక్షణ పథకాలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వంటశాలను,వసతి గదులను, డైనింగ్ హాలును,స్టోర్ రూమ్,పరిసరాలను పరిశీలించి తగు సూచనలు,సలహాలు అందించి వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పలువులు జడ్జిలు మాట్లాడుతూ అందరూ ఉండి కూడా తమ వారిని అనాధాశ్రమంలో ఉంచడం సరైన పద్ధతి కాదని వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు ప్రేమతో చూసుకోవాలన్నారు. అనాధాశ్రమంలో ఉన్న వృద్ధులకు తమ వారసుల ద్వారా ఇబ్బందులు ఎదుర్కొనే వారికి న్యాయ సహాయం కోసం వారానికి ఒక్కసారి ఆశ్రమానికి లాయర్లు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తామని న్యాయసేవాధికార సంస్థ నిరంతరం పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వయోవృద్ధుల సంరక్షణ చట్టాలున్నాయని తల్లిదండ్రుల పేరట ఉన్న ఆస్తిని వారసులు తీసుకొని సంరక్షణలో నిర్లక్ష్యం చేస్తే స్థానిక తహసిల్దార్,ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తే సంరక్షణ ఖర్చులతో పాటు వారసుల వద్ద నుండి ఆస్తిని తిరిగి తీసుకునే హక్కు ఉందన్నారు.

# అప్రమత్తతే గణపతి రక్ష..!

**-ఉత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకుందాం**
**-వినాయక నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం**
**-వినాయక మండపాలు ఏర్పాటులో జాగ్రత్తలు పాటించాలి**
**-వినాయక విగ్రహాలు తరలిపులో అప్రమత్తంగా ఉండాలి**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (23) :** వినాయక నవరాత్రులు వచ్చాయంటే అంద రిలో ఉత్సాహు నెలకొంటుంది. రోజురోజుకు విగ్రహాల పరిమాణం పెరుగుతోంది. ఈనేపథ్యంలో విగ్రహాల తరలింపులో నిర్వహకులకు పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ యేడు విగ్రహాలు విద్యుత్ తీగలకు తగిలి పలువురు ప్రాణాలు కోల్పోయారు. మరి కొందరు గాయ పడ్డారు. ఈ నేపథ్యంలో విధ్యుత్ శాఖ అదికారులు,పోలిస్ శాఖ,రెవెన్యూ, మండల అభివృద్ధి అదికారులు మండపాల నిర్వాహరులకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,ఫకిర్ కోండాపుర్, యామపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండా పుర్,వర్షకోండ,డబ్బ,ఎర్రపుర్, అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో ఒక్కో గ్రామంలో దాదాపు 10 కి పైయిగ గణేష్ ఉత్సవకమిటిలు ఉన్నాయి. వారు ఒక్కరిని మించి ఒక్కరు గణపతి ప్రతిమల పరిమితిని పెంచుకోని వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నారు. ఈమేరకు జిల్లా అదికార యంత్రాంగం అదేశానుసారంగా మండలంలోని అన్ని గ్రామలలో ,మండల కేంద్రంలో ఉత్సవ కమిటీలతో సమావేశాలు నిర్వహించి ఉత్సవ కమిటీ సభ్యులకు పలు సూచనలు అందజేశారు.



**అధికారుల చర్యలు.....**

వినాయక నవరాత్రి ఉత్సవాలకు నగరం సిద్ధమవుతోంది. నిర్వాహకులు ముందుగానే గణనాథుల విగ్రహాలను మండపాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలోనే విగ్రహాల తరలింపులో వరుస విద్యుత్ ప్రమాదాలు అధికారులను ఉలికిపాటుకు గురిచేశాయి. దీంతో పోలీసు,విద్యుత్,రెవెన్యూ, మండలపరిషత్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలకు గ్రామల వారిగా సిద్ధమయ్యారు. విగ్రహాల తరలింపు మార్గంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మలు,రహదారులపై గుంతలను గుర్తించి దిద్దుబాటు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడ అవంచానియ సంఘటనలు జరగకుండా చుస్తున్నారు.

**గణేష్ ఉత్సవ కమిటీకి పోలీస్ సుచనలు..**

గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించాలని పోలిస్ శాఖ కోరింది. గణేష్ మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీస్‌శాఖ వారి అనుమతిని తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల పోర్టల్‌లో ఆర్గనైజర్ల వివరాలను నమోదు చేసి లాగిన్ అవ్వాలని సూచించారు. ప్రతీ మండపానికి విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సూచించిన విధంగా విద్యుత్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద ఆర్గనైజర్లు తప్పకుండా 11 రోజులు ఉండాలని అన్నారు. 11 రోజులలో వినాయక నిమజ్జనాలు పూర్తి చేయాలని, ప్రతీ ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. వినాయక నిమజ్జనంలో అనుభవజ్ఞులైన వారు మాత్రమే పాల్గొని చెరువులలో నిమజ్జనం చేయాలని సూచనలు చేశారు. వినాయక మండపాలకు మద్యం సేవించి వెళ్లకూడదని ప్రజలకు సూచించారు. గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే సమిపం లోని పోలీస్ స్టేషన్ లేదా,100 కు సమాచారంఅందించాలన్నారు. విగ్రహాల ఎత్తుని బట్టి రహదారి మార్గం నిర్ణయించుకోవాలి.

**ఉత్సవాలలో ఎలాంటి ఇక్కట్లు రాకుండా విధ్యుత్ అదికారుల సుచనలు....**

ఎక్కడైనా సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి. విద్యుత్తు శాఖ సిబ్బంది ద్వారానే కనెక్షన్లు తీసుకోవాలి. ఐఎస్ఐ మార్క్ ప్రామాణిక విద్యుత్తు తీగలే వాడాలి. మండప నిర్వాహకులు ప్రతిరోజు తప్పనిసరిగా తీగలను క్షుణ్ణంగా పరిశీలించాలి. విద్యుత్ లైన్లకు కనీసం రెండు అడుగుల దూరం పాటించాలి. మెటల్ ఫ్రేమ్ లతో కూడిన డెకొరేషన్లను వీలైనంత వరకు తగ్గించాలి. మండపాలకు విద్యుత్ సరఫరా కనెక్షన్ కోసం సామాన్యులు స్తంబాలు ఎక్క వద్దు. విద్యుత్ సిబ్బంది ద్వారానే కనెక్షన్ పొందాలి. విద్యుత్తు తీగల నుంచి కనీసం 2అడుగుల దూరం పాటించాలని సూచించారు. తీగల్లో ప్రవహించే విద్యుత్తు సరఫరా ప్రభావం/ఇండక్షన్ ఉంటుంది. ఐఎస్ఐ మార్క్ కలిగిన ప్రామాణిక విద్యుత్ వైర్లను మాత్రమే వాడాలి. ఏ లాంటి జాయింట్ వైర్లు వాడరాదు. తగినంత కెపాసిటీ కలిగిన ఎంసిబీ తప్పని సరిగా వాడాలి. ఇది విద్యుత్ ప్రమాదాల నుండి రక్షణ ఇస్తుంది. మండపాల్లో విద్యుత్ సంబంధిత పనులు చేసేటప్పుడు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. విద్యుత్ వైర్లు, పోల్స్, ఇతర ప్రమాదకర విద్యుత్ పరికరాల నుండి పిల్లల్ని దూరంగా ఉండాలి. ఎవరికైనా విద్యుదాఘాతం తగిలితే వారి కి వెంటనే వైద్య సహాయం అందించి, ఆ ప్రమాదం గురించి దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి. వైరింగ్ లో ఎక్కడైనా లీకేజీ ఉంటే, వర్ధాలు కురిసినప్పుడు తేమ వలన విద్యుదాఘాతం తగిలే అవకాశమున్నది. మండపాల నిర్వాహకులు ప్రతి రోజు తప్పని సరిగా వైరింగ్ ను క్షుణ్ణంగా పరిశీలించాలి. విద్యుత్తు తీగలు తెగి పడినా, అత్యవసర పరిస్థితుల్లో 1912కి గానీ, సమీపంలోని ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్‌కు గానీ తెలపాలని కోరారు.

**ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి**

**ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్**



వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలి. వినాయక మండపం ఏర్పాటు చేసుకునేవారు పోలీస్ వారు ఏర్పాటు చేసిన పోర్టల్ ద్వారా పర్మిషన్ తీసుకొవాలి. గ్రామాలలో మండపాలు ఏర్పాటు చేసుకునే సమయంలో వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా చూసుకొని మండపం నిర్మాణం చేయ్యాలి. ఉన్నతాధికారుల పర్మిషన్ లేకుండా డీజే లు పెట్టడం నిషేధం.

**విద్యుత్ అధికారుల సలహాలు తీసుకోవాలి**

**ఇబ్రహీంపట్నం విధ్యుత్ ఇంజనీర్ సతీష్**



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకులను ఎర్పాటు చేసే ఉత్సవకమిటిల సభ్యులు సంబదిత విధ్యుత్ శాఖ అదికారులకు సమాచారం ఇచ్చి మండపం కు విధ్యుత్ సౌకర్యం చేసుకోవాలి. తమ ఇష్టానుసారంగా కనెక్షన్లు తిసుకోని ప్రమాదం కోని తెచ్చుకోవద్దు. మరింత సమాచారం కోసం గ్రామస్తాయి సిబ్బందినీ ఆశ్రయించాలి.

## మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పిఓపి వర్కర్స్ యూనియన్ అధ్యక్షునిగా ఎశమేని గణేష్

**- వరుసగా మూడవసారి ఎన్నిక**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఆగస్ట్ 23 :** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పిఓపి వర్కర్స్ యూనియన్ ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షునిగా ఎశమేని గణేష్ తన సమీప ప్రత్యర్థి పొన్నాల ఎల్లేష్ పై 14 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు ఎన్నికల్లో 114 ఓట్లు పొలవ్వగా ఏశమేని గణేష్ కు 54ఓట్లు రాగా పొన్నాల ఎల్లేష్‌కు 40ఓట్లు,జనగాం రమేష్‌కు 20 ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఏశమెని గణేష్ మాట్లాడుతూ వరుసగా మూడవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం భవన నిర్మాణానికి, సభ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులుగాకా వినయ్,ఓడాల రాకేష్ , ప్రధాన కార్యదర్శులుగా గుమ్మడి అంజ గౌడ్, సుద్ధపెల్లి లింగమూర్తి, కోశాధికారిగా మాతంగి శ్రావణ్,రైటర్‌గా చౌదరి శివకుమార్‌లనుఎన్నుకున్నట్లు తెలిపారు.

## ప్రెస్‌క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యులు భాశెట్టి హరీష్ పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,ఆగస్ట్ 23 :** మెట్‌పల్లి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్ పుట్టినరోజు వేడుకలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్ ,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఎండి అఫ్రోజ్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసమేని గణేష్ ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్,గట్టేపెల్లి రాజశేఖర్ అమ్ముల ప్రవీణ్ ఎస్పీ రమణ పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ & షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,ఆగస్ట్ 23 :** మెట్‌పల్లి లోని విధిత్ రెడ్డి గార్డెన్స్ లో మెట్‌పల్లి పట్టణ మరియు మెట్‌పల్లి మండలనికి చెందిన 13,015,080/- ఒక కోటి ముప్పై లక్షల పదిహేను వేళ ఎనభై రూపాయల విలువగల 130 కల్యాణ లక్ష్మీ మరియు షాధి ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే గారు అందించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ప్రగతి కుంటుపడిందన్నారు. కరోనా కష్ట కాలం లోనూ పింఛన్లు అందించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించి, కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్క హామీని సీఎం నెరవేర్చలేదన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు.

## కేసులు ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించుకోవాలి

**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, ఆగస్ట్ 23 :** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జగిత్యాల వారి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని కోర్టులలో మధ్య వర్తిత్వం (మీడియేషన్ డ్రైవ్) నిర్వహించడం జరుగుతుంది. ఇందులో రాజి పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు (దావాలు), కుటుంబ తగాదలకు సంబందించిన కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మోటార్ వాహనాల చట్టంకు సంబందించిన కేసులు, బ్యాంకు కేసులు మరియు చిట్ ఫండ్ కేసులు ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించుకోవాలి మరియు ఇట్టి అవకాశాన్ని కక్షిదారులు తేదీ 30.09.2025 వరకు సధ్వినియోగం చేసుకోగలరని చైర్మన్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జగిత్యాల శ్రీమతి సి రత్న పద్మావతి తెలియచేసారు.

1. మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారమైన వాజ్యాలలో న్యాయస్థానానికి చెల్లించిన రుసుము సెక్షన్ 66- ఎ తెలంగాణ న్యాయస్థానాల రుసుముల చట్టం క్రింద తిరిగి చెల్లించబడును. 2. మధ్యవర్తిత్వం ద్వారా వాజ్యాలు అంతిమంగా పరిష్కరించడమే కాక పునఃసమీక్షకు అప్పీలుకు ఆస్కారమియ్యవు.

**చైర్మన్**
**జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ**
**జగిత్యాల**

# పోలాల అమావాస్యకు “మట్టి ఎద్దులు”

**-అంతరించిన ఎద్దులు ,భక్తి శ్రద్ధలతో పోలాల అమవాస్య**

**-పిండి వంటలు ఉపవాసం తో పూజలు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (23) :** అన్నదాతకు సాగులో తోడుండే మూగజీవాలను కొలిచే పొలాల అమావాస్యను శనివారం లో ఘనంగా జరుపుకున్నారు. పూల దండలు, గజ్జెలు, కొత్త కన్నాలతో బసవన్నలకు ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు.ఎడ్లతో దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించి మొక్కులు చెల్లించారు. అనంతరం బసవన్న లను ఆలయాలకు తీసుకెళ్లారు. పల్లెలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని దైవాన్ని వేడుకున్నామని రైతులు పేర్కొ న్నారు. వ్యవసాయేతర కుటుంబాల వారు మట్టితో చేసిన ఎడ్ల ప్రతిమలను ఇళ్లల్లో ప్రతిష్ఠించి పూజలు చేశారు.గతం లో పండగను ఐదు రోజులపాటు ఘనంగా జరుపుకునే వారమని రైతులు పెర్కోన్నారు.

**గతం లో రైతన్న కు పెద్ద పండగా....**

సవత్సరం పాటు వ్యవసాయ పనులలో తమకు సాయంగా ఉన్న ఎడ్లు ,పంటల సుభిక్షంగా ఉండాలని కోరుతు



రైతులు పోలాల అమావాస్య సందర్భంగా ఉదయం నుండి ఎడ్లను అలంకరించుకోనీ అలాయలలో మొక్కు లూ చెల్లించుకోని కుంటుబ సమేతంగా ఎడ్లను వేడుకోని ప్రత్యేక పిండి వంటల తో సాయంత్రం ఉపావాసం విడిచె సాంప్రదాయం ఉందని రైతులు పెర్కోన్నారు.

**కానరాని కాడెద్దులు...**

వ్యవసాయ పనులుఖర్చు తక్కువ.. సమయం ఆదా ఆదరణ కోల్పోతున్న ఎడ్ల బండ్లు ఒకప్పుడు దుక్కి దున్నలన్నా ,విత్తు విత్తలన్నా , పండించిన పంట ఇంటికి చేరాలన్నా కాడెద్దులు. ఎద్దుల బండి కావాల్సిందే. వ్యవసాయంలో వాటి పాత్ర చాలా కీలకం.ప్రస్తుతం ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు అందు బాటులోకి వచ్చాయి.దీంతో కాడెద్దులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. చూద్దా మన్నా కానరాని పరిస్థితి ఏర్పడుతోంది. గ్రామాల్లో ఒకరిద్దరి వద్ద కాడెద్దులు కనబడుతున్నా అవి జ్ఞాపకాలుగా మిగిలిపోతున్నాయి.రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచిన ఎద్దులు, బండ్లు నేడు ఉనికిని కోల్పోతున్నాయి.ప్రస్తుతం గ్రామలలో కాడెద్దుల జాడ లేకుండా పోయాయి.

**మట్టి ఎద్దులకే పుజలు....**

అన్నదాతలకు వ్యవసాయ రంగంలో తాము పండిచే పంటలకు చేదోడు వాదోడుగా ఎద్దులు వ్యవ సాయంలో సాయం అయ్యె ఎద్దులు నేడు అంతరించి పోవటం తో ప్రతి సవత్సరం జరిగే పోలాల అమావాస్య కు నేడు ఎద్దులు లేకపోటంతో మట్టితో ఎద్దులను తయారు చేసి ప్రత్యేక పిండి వంటలతో మెక్కులను చెల్లించి పంటల ను రక్షించి లాభాలు రావలని మొక్కుల ను చెల్లించుకున్నారు.

**పోలాల అమావాస్య వ్రతకథ....**

పూర్వం పిల్లలమఱ్ఱి అనే గ్రామంలో సంతానరామావధానులు అనే స్మార్తపండితుడు ఉండేవాడు. ఆయనకు ఏడుగురు మగపిల్లలు. అందరికీ పెళ్లిళ్ళయి, కోడళ్ళు కాపురానికి వచ్చారు. పెద్దకోడళ్ళు ఆరుగురికీ పిల్లలు పుట్టారు గానీ, చిన్నకోడలు సుగుణకు మాత్రం పిల్లలు పుట్టడం, వెంటనే చనిపోతూండడం జరిగేది. అలా ఆరుసార్లు జరిగింది. ఆ కారణంగా ఏ కోడలికీ ఆ ఆరు సంవత్సరాలూ 'పోలాల అమావాస్య వ్రతం' చేసుకోవడం కుదరలేదు. అందుచేత సుగుణంటే వారికి చాలా కోపం. సూటిపోటి మాటలతో బాధించేవారు. ఏడవ సంవత్సరం సుగుణ మరోసారి గర్భవతి అయింది. ఈ సారి సుగుణను పిలవకుండా వ్రతం చేసుకోవాలని పెద్దకొడళ్ళు నిర్ణయించుకున్నారు. సరిగ్గా శ్రావణ అమావాస్యనాడు సుగుణకు ప్రసవమై, మృతశిశువును కంది. ఈ సంగతి తోటికోడళ్ళకు తెలిస్తే తనను వ్రతానికి పిలవరని తలచి, చనిపోయిన బిడ్డను తన గదిలో దాచి, ఎవరికీ అనుమానం రాకుండా తన కడుపు దగ్గర చిన్న గుడ్డలమూట వుంచి తన తోటికోడళ్ళతో కలిసి 'పోలాల అమావాస్య వ్రతాన్ని' ఆచరించింది. ఆ తర్వాత తన ఇంటికి వచ్చి మరణించిన తన పుత్రుని ఎత్తుకుని కన్నీటితో స్మశానానికి వచ్చి, గతంలో తన పుత్రుల సమాధుల దగ్గర కూర్చుని, కన్నీరు మున్నీరుగా విలపించ సాగింది.అప్పటికి బాగా చీకటి పడింది. ఆ సమయంలో గ్రామ సంచారానికి బయలు దేరిన పోలాలమ్మదేవి, సుగుణ దగ్గరకు వచ్చి 'ఎందుకు రోదిస్తున్నావు' అని అడిగింది. సుగుణ తన కన్నీటి కథను వివరించి చెప్పింది.

# వంద శాతం అక్షరాస్యత కోసం ఉల్లాస్ కార్యక్రమం

**ధర్మపురి ఏంపిడిఓ పత్తి రవీందర్**

**చురకలు విలేఖరి,ధర్మపురి, ఆగస్టు, 23 :** ధర్మపురి పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల యందు ఉల్లాస్ కార్యక్రమంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథి గా విచ్చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి పత్తిరవీందర్ గారు మాట్లాడు తూ వయోజన నిరక్షరాస్యులం దరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశ పెట్టిన ఉల్లాస్ పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని అధికారులను,మహిళా సంఘ ప్రతి నిధులు లను కోరారు.మండల విద్యాధి కారి సీతా లక్ష్మీ గారు మాట్లాడుతూ అక్షరాస్యత,ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత,ఆరోగ్య సంరక్షణ అవగాహన,కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ పథకం లక్ష్యాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



కొలిచాల శ్రీనివాస్,ఐకెపిఏపిఎం ప్రవీణ్, మెప్మ ఏపిఎం జలంధర్, రిసోర్స్ పర్సన్స్ బండారి సంతోష్,కనపర్తి సంతోష్, సిఆర్పీలు సత్యనారాయణ, శ్రీనివాస్, రాజ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు,మహిళా సంఘ ప్రతినిధులు,మెప్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 23 :** న్యాయవాదుల సమస్యల ను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో టిపిసిసి లీగల్ సెల్ జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయ వాదుల ఎదుర్కొంటున్న సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో న్యాయ



వాదుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, సీనియర్ న్యాయవాదులకు పెన్షన్, న్యాయవాదుల డెత్ బెనిఫిట్స్ రూ.20లక్షల పెంపు, న్యాయవాదులకు ఇండ్ల మంజూరు, హెల్త్ కార్డుతో నగదు రహిత వైద్యం తదితర అంశాలను సీఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటి జగదీశ్వర్, ఎస్పీ సుబ్రహ్మణ్యం, వెంకటస్వామి, బండ భాస్కర్ రెడ్డి, మహమ్మద్ సలీం, లక్ష్మయ్య, రజినేష్, రవితేజ, పుప్పాల అశోక్, లక్ష్మణ్, వెంకటరమణ, వెంకటేశ్వర్రావు, దీప్, మహేష్,అరుణ్ కుమార్,ఉమా మహేష్, వెంకటేష్, వెంకటస్వామి, కోమిరెడ్డి లింగారెడ్డి, సత్యం, హఫీజ్, రజాక్, కీర్తి దినేష్, వేణు, జెడి. సుధాకర్, రాజేందర్, ఆనంద్, సుమలత, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## బాశెట్టి హరీష్‌కు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,ఆగస్ట్ 23 :** జ్యోతి జాతీయ దినపత్రిక కోరుట్ల ఆర్సి ఇంచార్జ్ ,టియుడబ్ల్యూ జే ఐ జేయు జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు, బాశెట్టిహరీష్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ వారితో పాటు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, జగిత్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దోమకొండ రమేశ్, ముద్దం ప్రశాంత్,దురిశెట్టి దినేశ్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్,మజ్జు,శ్యామ్, చిరంజీవి అన్వర్ శీను తదితరులు పాల్గొన్నారు.

## డా:బి.ఆర్.అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డ్ గ్రహీతకు సన్మానం



**చురకలు ప్రతినిధి,జగిత్యాల ఆగష్టు 23 :** డా.బి.ఆర్.అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత మెట్టు దాస్ కు జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా సమైక్య ఆధ్వర్యంలో శనివారం జిల్లా సమైక్య సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ మండల సమాఖ్య అధ్యక్షురాలు సత్తవ్వ,గ్రామ సంఘం అధ్యక్షురాలు లావణ్య ,ఏపియం తైదల రాజయ్య మరియు సీసీ లు గంగారం,రవీందర్ వివిధ గ్రామాల విఓఎలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం



**చురకలు విలేఖరి,వెల్గటూర్,ఆగస్ట్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీలు, ఉద్యోగ విరమణ పొందిన పలువురు ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పాఠశాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన గుడిపాటి శ్రీనివాస్ రెడ్డి,పరస్పర బదిలీలపై వెళ్లిన మనోజ్ కుమార్,లక్ష్మీదీప,లెక్చరర్ గా ఉద్యోగం సాధించి వెళ్లిన మార్కండేయలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా వారు పాఠశాలకు అందించిన సేవలు,విద్యార్థుల పురోభివృద్ధి కోసం చేసిన కృషి మరువలేని దనికొనియాడారు.ఈ కార్యకమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు పద్మలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 23 :** ధర్మపురి మండల టాటా మ్యాజిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా రామయ్యపల్లె గ్రామానికి చెందిన కేతిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షునిగా అర్షద్, కోశాధికారి నక్క సతీష్ లు ఎన్నికయ్యారు. ఎన్ని కైన నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# రైతులు అధైర్య పడవద్దు..జిల్లాలో యూరియా కొరత లేదు

**-కృత్రిమ కొరతకు తెరలేపిన బిజెపి బిఆర్ఎస్ నాయకులు**

**-అవగాహనరాహిత్యంతో మాట్లాడుతున్న మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్**

**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 23 :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ... వర్షాకాలం పంటలకు సరిపడా యూరియాను జిల్లాలో పకడ్బందీగా సరఫరా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సాగు జరుగుతున్న పంటను అంచనా వేసి సింగిల్ విండో ఫర్టిలైజర్ల ద్వారా రైతులకు యూరియాను అందిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఎన్డిఏలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి యూరియాను అందించడంలో వైఫల్యం చెందారని ఎద్దేవా చేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 76, వేల పై చిలుకు పంటలు సాగుబడి అవుతోందని 28 లక్షల ఒక వంద 95 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని అన్నారు. పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మారం అన్ని మండలాలలో రెండు లక్షల 50 వేల ఎకరాలు సాగు జరుగుతుందని మరో 15 వేల ఎకరాలు రైతులు వరి నాట్లు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సారెస్పీ ద్వారా చెరువులు కుంటలు సమృద్ధిగా ఉండడంతో సాగు బడికి రైతులు ముందుకు వచ్చారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని పేర్కొన్నారు. నెలవారీగా యూరియాను అందిస్తున్నామని జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 21వేల 581 మెట్రిక్ టన్నుల యూరియా మార్కెట్లో ఉందని పేర్కొన్నారు. కొత్తగా వేసే సాగు బడికి 65టన్నుల యూరియా అవసరము పడుతుందని తెలిపారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎవరికి ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు.పెద్దపల్లి నుండి ఇతర ప్రాంతాలకు యూరియా తరలిపోకుండా నాలుగు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 65 నుండి 70 శాతం యూరియాను రైతులు వినియోగించుకున్నారని తెలిపారు.రామగుండంలో ఉన్న ఎరువుల ఫ్యాక్టరీ 78 రోజులుగా మూతపడి ఉందని దానిని సరిచేసి తెరిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా అని అన్నారు. తెలంగాణకు నష్టం జరుగుతోందని ఎంపీలు పార్లమెంటులో ప్రశ్నించిన స్పందించడం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ లు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలిసి యూరియా అందించాలని అడిగిన కేంద్రం స్పందించకపోవడం హాస్యాస్పదమన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఏమి మాట్లాడుతున్నారో అర్థం అయ్యే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణకు యూరియా కావాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ ల నిరసనకు ప్రియాంక గాంధీ మద్దతు పలికి తెలంగాణకు యూరియాను అందించాలని కోరారని పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడే మాటల్లో స్పష్టత లేదని యూరియా ఇచ్చిన వారికి మద్ద ఇస్తామని తెలపడం సిగ్గుచేటని యూరియా కృత్రిమ కొడతాను సృష్టించేది బి ఆర్ ఎస్ నాయకులు అని పేర్కొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కేటీఆర్ చెంప చెల్లుమనిపించే విధంగా సమాధానం ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డి దామోదర్ రావు,అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, సాయిరి మహేందర్, గాజుల రాజమల్లు,, ఉస్తెం గణేష్, అమీర్ శెట్టి రాజలింగం, పన్నాల రాములు, అమీరి శెట్టి తిరుపతి, ముత్యాల రవీందర్, పళ్ళ సురేష్, కల్లెపెల్లి జానీ, గాదాసు రవి, బండ గోపాల్, దున్నపోతుల రాజయ్య,మమ్మద్ రఫీక్, చింతల రాజు, మధు, దొరికొండ ప్రభాకర్, బండారి రమేష్, అమీనోద్దీన్, ఆరెపల్లి కిరణ్, సముద్రాల విష్ణు, మేడి శ్రీనివాస్ గౌడ్, , లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాత పెన్షన్ పునర్ధించాలి

**-టిజిటిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర్ భీక్కు నాయక్ డిమాండ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 23 :** తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన జీవో నెంబర్ 28కు వ్యతిరేకంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేట పాఠశాలలో బ్లాక్ ఢే నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు తెలంగాణలోని ఏ ఒక్క ఉద్యోగుల ఉపాధ్యాయుల సంఘాన్ని కూడా సంప్రదించకుండానే తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల నూతన పెన్షన్ విధానంలోని కొనసాగుతారని 2014 ఆగస్టు 23న జీవో ఎంఎస్ నెంబర్ 28 ఇచ్చి సిపిఎస్ ఉద్యోగులకు ఉరితాడు వేసింది.సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునర్ధరణ చర్యలు చేపట్టవలసిందిగా ప్రజా ప్రభుత్వం కి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర భిక్కు నాయక్, జడ్పిహెచ్ఎస్ ఎల్లారెడ్డిపేట ఇన్చార్జి హెచ్ఎం జి స్వామి, గారు శైలజ, వేణుగోపాలరావు, శ్రీకాంత్, మధుసూదన్, ఇబ్రహీం, ఎన్ రాజు, అంజన్ రెడ్డి, శ్రీ శైలావతి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎస్ రమాదేవి, మానసవీణ, అనిల్ కుమార్, రాజా రవికుమార్, మధు, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల దేవిశ్రీ గార్డెన్స్‌లో టిపిసిసి లీగల్ సెల్ సమావేశం

**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,ఆగస్ట్ 23 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా దేవి శ్రీ గార్డెన్స్ లో మెట్పల్లి కోరుట్ల జగిత్యాల్ ధర్మపురి వేములవాడ సిరిసిల్ల బార్ అసోసియేషన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన న్యాయవాదులతో సమావేశం టి పి సి సి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గుండి జగదీశ్వర్ సమక్షంలో న్యాయవాదుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి న్యాయవాదుల సలహాలు సూచనలు స్వీకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ 41/A సి ఆర్ పి సి బెయిలు విధానాన్ని వద్దు చేయాలని జూనియర్ న్యాయ వాదులకు స్టైఫండ్ సీనియర్ న్యాయ వాదులకు పెన్షన్ న్యాయవాదులకు ఇంటి మంజూరు డెత్ బెనిఫిట్ 20 లక్షలకు పెంపు మెడికల్ క్యాష్ లెస్ ట్రీట్మెంట్ విధానం ఏపీపీ జిపి నియామకల్లో కాంగ్రెస్ సైనికులకు అవకాశం కల్పించాలని పలువురు సూచనలు చేశారు.ఇట్టి కార్యక్రమంలో మెట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు కోటగిరి వెంకటస్వామి కొమ్మిరెడ్డి లింగారెడ్డి అలల సత్యం హఫీజ్ రజాక్ కీర్తి దినేష్ వంగ వేణు జేడీ సుధాకర్ నల్ల రాజేందర్ సురక్ష ఆనంద్ సుమలత ఏనుగు మల్లిక తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారుల సమస్యలను పరిష్కరించండి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) ఆగస్టు 23 :** మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మత్స్యశాఖ సమస్యల పై మంత్రి వాకిడి శ్రీహరి ని కలిసిన జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి మర్యాదపూర్వకంగా కలిశారు.శనివారం హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో మత్స్యశాఖ మంత్రి వర్యులు వాకిడి శ్రీహరి ని మర్యాద పూర్వకంగా కలిసి మత్స్యశాఖ సమస్యలను జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ వివరించారు.వాటిలో ముఖ్యంగా ఇప్పటికే ఆలస్యం అయినా ఉచిత చేప పిల్లలను త్వరితగతిన నాణ్యమైన సైజ్ గల చేపపిల్లలను పంపిణీ చేయాలని అదే విధంగా మత్స్య కార్మికులకు కొత్త పథకాలను పెట్టి వారికి అండగా నిలవాలని మంత్రి ని కోరగ దానికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం 123 కోట్ల రూపాయలు విడుదల చేస్తుందని ఈ సంవత్సరం నుండి వీలైనంత త్వరగా నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేస్తామని మత్స్యకార్మికులకు నూతన పథకాలకు రూపకల్పన జరుగుతుంది అని మంత్రి గా తెలిపారు.



## ప్రాథమిక, అంగన్వాడీ చిన్నారులకు ఆటల పోటీలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 23 :** జాతీయ క్రీడా దినోత్సవ వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, అంగన్వాడి చిన్నారులకు ఆటలు పోటీలు నిర్వహించారు.అంగన్వాడి చిన్నారులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల రన్నింగ్ పోటీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించారు.రన్నింగ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మెడల్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, సిడిపిఓ సబిత, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయానికి 50 లక్షల రూపాయలు మంజూరు

**-మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన పలిమెల ప్రజలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 23 :** మంథని నియోజకవర్గంలోని అతిమారుమూల ప్రాంతమైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని పలిమెల మండలానికి ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం తెలంగాణ ప్రభుత్వం నుండి పలిమెల నూతన మండల పరిషత్ కార్యాలయానికి కోటి 50 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది.మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రివర్యులు సీతక్క కి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు,పలిమెల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఉండడం వల్ల మారుమూల ప్రాంతమైన ఈ మండలంలో గ్రామాలైన పంకెన, పలిమెల, దమ్మురు, సర్వాయిపేట, లెంకల గడ్డ, మోదేడు, నీలంపల్లి, ముకునూరు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేవేసే విధంగా ఉపయోగపడుతుంది.పలిమెల నూతన మండల పరిషత్ నిర్మాణానికి కోటి 50 లక్షలు ప్రభుత్వం నుండి మంజూరు కావడం పై మండలంలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రజలు మంత్రివర్యులు శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# మానవ మనుగడకు అక్షరాస్యతే కీలకం

**-మండల విద్యాధికారి ప్రభాకర్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 23 :** అక్షరాస్యత ప్రతి వ్యక్తి జీవితం లో అత్యంత కీలకమైన అంశ మని విద్య ద్వారానే సమాజం లోనే అంతరాలను తొలగించ వచ్చునని మండల విద్యాధికారి ప్రభాకర్ పేర్కొన్నారు.వెల్గటూర్ మండలంలోని ఐకెపి సెంటర్లో శనివారం నవభారత్ సాక్షరతా కార్యక్రమం(ఎన్ఐఎల్పి)లో భాగంగా ఏర్పాటైన (యుఎల్ఎల్ఏ ఎస్) కోసం గ్రామస్థాయి వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 15 సంవత్సరాల పైబడిన ప్రతి మహిళ కనీస అక్షరాస్యతాసాధించాలనే లక్ష్యంతో ఏర్పాటైనఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంఈఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి మండల స్థాయిలో చైర్ పర్సన్గా ఎంపీడీవో,సభ్య కార్యదర్శిగా మండల విద్యాధికారి, వివిధ స్థాయిలో మండల అధికారులు కమ్యూనిటీ,సివిల్ సొసైటీరిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయు లు సభ్యులుగా ఉంటారు.గ్రామ స్థాయిలో గ్రామంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు కన్వీనర్ గా, విఓఏ, కోకన్వీనర్ గా వ్యవహరి స్తూ వాలంటీర్ల సహాయంతో కార్యక్రమం నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల తాసిల్దార్ శేఖర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృపాకర్, ఏపీఎం తులసిమాల రిసోర్స్ పర్సన్లు ఆగమయ్య , సంపత్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయు లు సిసిఓ శ్రీనివాస్, వివిధ గ్రామాల మహిళా సమాఖ్య అధ్యక్షులు, వెన్నెల సమాఖ్య ఉద్యోగులు పాల్గొన్నారు.

# సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు

**-చిన్నారులకు ,మహిళలకు క్రీడా పోటీలు**

**-వేములకుర్తిలో సాంస్కృతిక కార్యక్రమాలు**

**-సత్యసాయి గ్రామ సంకీర్తణ కార్యక్రమం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల సత్యసాయి సేవసంఘం అధ్వర్యం శనివారం ఓం శ్రీ సాయిరాం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవం కార్యక్రమం అతిపురతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలయం లో నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని ,విద్యార్థులకు మహిళలకి, పురుషులకి వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. యువతకి వాలీబాల్ పోటీ నిర్వహించారు.అందులో వేముల కుర్తి గ్రామానికి చెందిన వాలీబాల్ టీం గెలుపొందడం జరిగింది. స్పోర్టివ్ స్పిరిట్గా మెమొంటోనీ వారి జ్ఞాపకంగా హై స్కూల్ కి అందజేయడం జరిగింది. అనంతరం గ్రామంలో నగర సంకీర్ణ కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాగెళ్ల వెలయేశ్వర్ ,సమితి కన్వీనర్ గూడ రమేష్ ,గంట శ్రీనివాస్,హరీష్,గణేష్ ,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల్ల గంగన్న, దుంపెట మహేష్,అరె మల్లయ్య, రెడ్డ వేన రాజశేఖర్,కోటగిరి అశోక్, పుప్పాల వెంకటేష్,మగ్గిడి రవి,పెంట మహేష్, అర్చకులు మంత్రరాజం శ్రీనివాస చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగష్టు 23 :** సెప్టెంబర్ 13న నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి అన్నారు. శనివారం జిల్లా కోర్టులో జిల్లా సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్లో రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్, సివిల్ కేసులను ఇరు పక్షాల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చన్నారు. పోలీసు అధికారులు తమ పోలీస్ స్టేషన్ల వారిగా తమ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. రాజీకి వీలున్నా క్రిమినల్ కేసుల్లో కక్షిదారులు భవిష్యత్తులోప్రశాంత జీవనం కోసం తమ కేసుల పరిష్కారానికి ముందుకు రావాలన్నారు. జిల్లా న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, న్యాయవాదులు, సంబంధిత శాఖల సమన్వయంతో జాతీయ మెగా లోక్ ఆదాలత్



విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి నారాయణ. సీనియర్ సివిల్ జడ్జి వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ, డిఎస్పీలు వెంకటరమణ, రఘుచందర్, రాములు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శ్రీరాములు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో పరేడ్ గ్రౌండ్ను విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 23 :** వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మహాగర్జన కార్యక్రమం హైద్రాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో సెప్టెంబర్ 9న జరగనుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లె అనిల్ అన్నారు. శనివారం మండలంలోని తుంగూరు గ్రామంలో వికలాంగులు, వృద్ధులతో సమావేశాన్ని మండల అధ్యక్షుడు సుద్దాల తిరుపతి.ఆధ్వర్యంలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా బొల్లె అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వస్తే వికలాంగుల పెన్షన్ను రూ.4 వేల నుండి రూ.6వేలకు. చేయూత పెన్షన్లను రూ.2 వేల నుండి 4వేలకు పెంచుతామని హామీ ఇచ్చి ప్రభుత్వం నేరవేర్చడంలో విఫలమైంద న్నారు. ప్రభుత్వం స్పందించి పెన్షన్లు పెంచే వరకు పోరాటం చేస్తామన్నారు. హైద్రాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో సెప్టెంబర్ 9న జరిగే వికలాంగుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శీలం రాజన్న,శ్రీను,రాజన్న,లక్ష్మి,మౌనిక, ఉషారాణి,రాజేశ్వరి,లింగయ్య, నర్సయ్య, మల్లయ్య, నచ్చయ్య, గంగయ్య, పద్మ, గంగ, లక్ష్మి, నర్సవ్వ, లక్ష్మి, జమున, భాగీరథి తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**చురకలు విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఇప్పల రాజయ్య (61)అను నతడు అనారోగ్యంతో బాధప డుతూ జీవితం పై విరక్తి చెంది శనివారం ఉదయం లుంగీపంచెతో టేకు చెట్టుకు ఉరిసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. సంవత్సరం క్రితం నుండి హై,బీపీ, కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరిగినా వ్యాది నయం కాక పోవడంతో బలవన్మరణానికి పాల్పడినట్లు మృతుని భార్య ఇప్పల పెద్ది రాజమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఆర్, ఉమాసాగర్ తెలిపారు.

## వెంకటాపూర్ శివారులో రోడ్డు ప్రమాదం

**-బాధితులను ఆసుపత్రికి తరలించిన సిఐ**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, ఆగష్టు 23 :** శనివారం సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో గాయపడిన వారిని,జగిత్యాల నుండి కోరుట్లకు వస్తున్న కోరుట్ల సిఐ సురేష్ బాబు గమనించి, తన పోలీసు వాహనంలో వెంటనే ఆసుపత్రికి తరలించారు. 24 గంటలు పోలీసు విధుల్లోనే ఉండి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తున్న సిఐ సురేష్ బాబు సేవలను కుటుంబ సభ్యులు కృతజ్ఞతతో స్మరించారు.కోరుట్ల పట్టణ వాసులు కూడా ఆపదలో ఉన్న బాధితులను ఆదుకున్న సిఐ సేవలు మరువలేనివి అంటూ ప్రశంసించారు.

## వ్యక్తిని ఢీకొట్టిన లారీ, తీవ్రగాయాలు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్, 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం సమీపంలో రాష్ట్రరహదారిపై శనివారం ఉదయం వెల్గటూర్ నుండి స్థంభంపల్లి వైపు రోడ్డు పక్క నుండి కాలినడకన వెళుతున్న వ్యక్తిని వెనుకనుండి వచ్చిన లారీ ఢీ కొట్టడంతో దూరంగా ఎగిరిపడడంతో తీవ్రగాయాలు కాగా వెంటనే 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి స్థంబంపల్లి వద్ద బాతుల పెంపకం ద్వారా జీవిస్తున్న వలస కూలిగా గుర్తించారు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## అంగన్వాడీలకు 18వేల వేతనం అందించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగష్టు 23 :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు రూ.18వేల వేతనం అందించాలని కోరుతూ శనివారం అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటియూసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడరాలు సాయిశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు చెల్లించాలని, ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ల. ఆయాల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కామ్రేడ్ సురువరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టేకుమల్ల సమ్మయ్య, భాగ్యలక్ష్మి, సుతారి రాములు, హనుమంతు, ఎండి. ముక్రం, వెన్న మహేష్ ,వెన్నసురేష్, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి**
**నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా పీస్ కమిటి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 23 :** సెప్టెంబర్ 4న వేములవాడలో.. 6న సిరిసిల్లలో వినాయక నిమజ్జనానికి పకడ్బందీగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నవరాత్రి ఉత్సవాలు,వినాయక నిమజ్జనం, మిలాద్ ఉన్నబి పండుగల సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పీస్ కమిటి సమావేశాన్ని ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సెప్టెంబర్ 5న మిలాద్ ఉన్ నబి పండుగ, ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం కార్యక్రమాలు సిరిసిల్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 4న వేములవాడలో, సెప్టెంబర్ 6న సిరిసిల్లలో వినాయక నిమజ్జనం జరగాలని, దానికి తగిన విధంగా రెవెన్యూ,, నీటిపారుదల, పోలీస్ ఫిషరీస్ , ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గణేష్ మండపాలకు నిమజ్జనం రోజు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఎటువంటి కోతలు లేకుండా కొనసాగాలని, నిమజ్జనం పాయింట్లు వద్ద పవర్ జనరేటర్ లను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించు కోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో 3 చొప్పున క్రేన్లు,10 మంది చోప్పున గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని అన్నారు. నిమజ్జనం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించేందుకు సిరిసిల్ల పట్టణంలో 1, వేములవాడ పట్టణంలో 1 అగ్నిమాపక వాహనం, ఇతర ప్రాంతాలకు టూ వీలర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం జరిగే రోజు లిక్కర్ షాప్ మూసి వేయాలని అన్నారు. గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, బృందాలను అందుబాటులో పెట్టుకోవాలని , త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు, మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు .వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. వినాయక మండపాల వద్ద సరైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జనానికి అనువైన ప్రాంతాలను పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది సహకారంతో గుర్తించాలని కలెక్టర్ పంచాయతీ అధికారిని ఆదేశించారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను, మిద్ ఉల్ నబీ పండుగ నిర్వహించేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ, మిలాద్ ఉన్ నబి, గణేష్ నిమజ్జనం కలిసి వస్తున్న నేపథ్యంలో మతసామరస్యం దెబ్బతినకుండా పకడ్బందీ భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్వేషాలు రెచ్చగొట్టే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎరువులు అందుబాటులో లేక రైతుల ఇబ్బందులు

**-రైతులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధి కరువు**
**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 23 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా యూరియా అందుబాటులో లేకపోవడంతో జిల్లా అన్నదాతలకు యూరియా కష్టాలు ఎదురవుతున్నాయని,రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సమయానికి యూరియా అందక పంటలు దెబ్బ తింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో యూరియా వినియోగం అత్యధికంగా ఉంటుందని, ఈ తరుణంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరా చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదని పేర్కొన్నారు. యూరియా కోసం అన్ని పనులు వదిలేసి క్యూలో నిలబడాల్సి వస్తుందని, అయినప్పటికీ యూరియా అందడం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం శ్రమించే రైతులు తమ పంట పొలాలను రక్షించుకునేందుకు సకాలంలో యూరియా లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు సరిపడంతా యూరియాను ఆయా కేంద్రాల వారిగా అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా గతంలో ఎన్నడు లేని విధంగా జిల్లాల్లో యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, నెలవారీ కేటాయింపుల ప్రకారం రాష్ట్రానికి ఎరువుల సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలపై ఉందన్న విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. గత బీఆర్ఎస్ హయంలో పదేళ్ల పాటు రైతుల పక్షపాతిగా తమ నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో అన్నదాతల కోసం అనేక సంస్కరణలు తెచ్చినట్లు గుర్తు చేశారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని గుర్తు చేశారు. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి ఇబ్బందులు లేకుండా చూసుకుందా మన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వాల హాయంలో రైతులు ఎరువులు, విత్తనాలు పొందడానికి నానా ఇబ్బందులు పడుతుండడం తమను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నట్లు అవుతుందన్నారు. ఈ ప్రభుత్వాలపై రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు నిరాశతోనే ఉన్నారన్నారు. రైతులు, ప్రజలు ఆశించిన అంత మేరకు పాలన జరగకపోవడం దురదృష్టకరమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాలకు అన్ని వర్గాల ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. కాగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఇప్పటికే పలుచోట్ల ఆయా పంటలు దెబ్బతింటున్నాయని, యూరియా కూడా సరైన సమయానికి అందకపోతే అన్నదాతల ఆవేదన మరింతగా పెరుగుతుందని వారి బాధను అర్థం చేసుకొని యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## దుర్గామాత అమ్మవారికి 108 నైవేద్యాలు



**చురకలు విలేకరి, కోరుట్ల,ఆగస్టు 23 :** కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణ మాసం చివరి రోజులలో రాత్రి అమ్మవారికి 108 నైవేద్యాలతో అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ చివరి శ్రావణమాసం లో రోజున మహిళలకు అతి పవిత్రమైన రోజు కాబట్టి మహిళలందరూ 108 నైవేద్యాలతో అమ్మవారికి సమర్పించి, వారి కోరికలను తీర్చమని వేడుకున్నారు. శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని,అందులో భాగంగానే శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహిం చారని వారు తెలిపారు. ప్రతి శ్రావణమాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నోములను నోచుకోవడం ఆనవాయితీగా వస్తుందని వారు అన్నారు. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ. తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు. ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్ఠతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని వారు అన్నారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం. ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు,నోములు,ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు. అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్,వడ్లకొండ శ్రీనివాస్ వివరించారు. అంతేకాకుండా శ్రావణ మాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం. ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాలమాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని కటుకం గణేష్, వడ్లకొండ శ్రీనివాస్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్,ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్,సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్,చింతకింది సత్యనారాయణ,కరెంటు విజయ్, ముల్క గంగాధర్,కార్తీక్,అర్చకులు శివ,అధిక సంఖ్యలో మహిళా భక్తులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్బిఎంలో స్వాగతోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 23 :** కోరుట్ల పట్టణంలోని పిఆర్బిఎం జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమం తరంగ్-2025 ను ఓ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి ప్రతిరోజూ కళాశాలకు హాజరు కావాలని, ఉన్నత విద్యలు అభ్యసించి, ఉన్నత పదవులు పొందుతూ అన్ని రంగాల్లో ప్రతిభ చూపించాలన్నారు. ఈ సాంకేతిక యుగంలో నంబర్ వన్ గా నిలవడం ద్వారా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షులు ఎం.ఏ. భారీ, ట్రస్మా కార్యదర్శి జి. వెంకటేష్, ట్రస్మా ఖజాంచీ దీపక్ , లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ టి. సత్యనారాయణ, అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.